# చదువుల కోవెల

నా ఉన్నతికి కారణము మనకున్న గొప్ప ఉపాధ్యాయుల వల్లనే. వారి క్రమశిక్షణా దిశా నిర్దేశాలు, అనుసరించే బోధనా పద్ధతులు ప్రతి సమస్యను పరిష్కరించేందుకు ఒకరినొకరు గౌరవించు కొంటూ పాఠశాల అభ్యున్నతికి అవిరళ కృషి చేసారు. విద్యార్థులకు అవసరమైన బోధనా విషయాలలో సంపూర్ణముగా సంతోష పరచగలిగి ప్రతి విద్యార్థి హృదయములో సుస్థిర స్థానం సాధించారు వివిధ సబ్జెక్టులను బోధించడం మరియు ప్రత్యేక తరగతులకు హాజరవడం నాకు స్పష్టంగా గుర్తుంది సంస్కృత పాఠశాల కావున ఒక ప్రత్యేకతను సంతరించుకొంటూ వివిధ రంగాలలో ఎంతోమంది

నిష్ణా తులను తయారు చేసి రాష్ట్రములోనే కాక ఈ పాఠశాల పూర్వ విద్యార్థిని విద్యార్థులు ప్రపంచము నలుదిశలా తమ ఉనికిని చాటుతుండడం ఈ పాఠశాల గొప్పదనానికి నిదర్శనం. కనీస రవాణా సౌకర్యం లేని గ్రామానికి చదువుకోడానికి వెళ్లడం ఆ రోజులలో గొప్ప సాహస యాత్రా గానే భావించాలి. పాఠశాల ఆవరణ సువిశాలముగా, కొబ్బరి అశోక చెట్ల మధ్య గులాబీ మరియు వివిధ రకాల పూల మొక్కలతో ప్రశాంతమైన వాతావరణములో ఎంతో ఆనందదాయకముగా ఉండేది. తరగతిగదిలలో ఉపాధ్యాయులు సంస్కృతం బోధించేటప్పుడు గురుకులపాఠశాలను గుర్తుకు తెచ్చేది నేను చదివిన కాలములో ప్రధానోపాద్యాయులుగా పని చేసిన శ్రీ తన్నీరు గురవయ్య

గారు నవ్వుతూ అందరినీ పలకరిస్తూ ఉండేవారు ఆయనను చూస్తే విద్యార్థులందరూ ఒకింత జాగ్రత్తతో కూడిన గౌరవంగా మెలిగేవారు. ప్రత్యేకించి పదవ తరగతి పరీక్షల సమయములో రాత్రి వేళలందు ప్రత్యేక తరగతులు నిర్వహించడం ద్వారా ఉతీర్ణత శాతం పెరిగేందుకు కృషి చేయడం జరిగింది . పరిసర గ్రామాలనుండి వచ్చే విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించి వారికి ప్రతి సంవత్సరం ఉపకారవేతనాలు అందచేసి ప్రోత్సహించేవారు సోషల్ మాస్టర్ సుబ్బారావు గారు విద్యార్థులకు జనరల్ నాలెడ్జ్ని పెంపొందించేందుకు ప్రతి రోజూ వార్తాపత్రికలలో వచ్చే హెడ్ లైన్స్ బ్లాక్ బోర్డు పై రాయించేవారు. సైన్స్ టీచర్ సూర్యకుమారి గారు బోధనతో పాటుగా విద్యార్థులకు పాఠశాల ఆవరణలో పరిశుభ్రత, పచ్చదనం పై అవగాహన మరియు కూరగాయమొక్కల పెంపకంలో అనుసరించాల్సిన మెళకువలు తెలియజేసేవారు డ్రిల్ (PET )మాస్టర్ విశాలమైన క్రీడా మైదానములో క్రికెట్,బాల్ బాడ్మింటన్, ఖోఖో ,కబ్బడి ,టెన్ని కాయిట్,పలు క్రీడల్లో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ

ఇచ్చేవారు.మన క్రీడాకారులు పాఠశాల స్థాయి పోటీలలో పాల్గొని గెలుపొందటం పాఠశాలకే గర్వకారణం..నిష్ణాతులైనా ఉపాధ్యాయుల బృందం బోధనతలతో, వారు విద్యార్థులపై చూపే శ్రద్ధ, తీసుకొనే జాగ్రత్తలతో మన భవిష్యత్ కు భరోసా కలిగేది. తోటి విద్యార్థులు చూపిన ప్రేమాభిమానాలు సోదరభావాన్ని కలిగిస్తూ సొంత కుటుంబమలో ఉన్నామన్న అభిప్రాయం కలిగించేవి. విద్యానంతరం పాఠశాలను విడిచి వెళుతుంటే కలిగిన తియ్యని బాధ, అనుభూతి ,ఆనందాన్ని అనుభవించే కాని, ఇప్పుడు మాటల్లో చెప్పలేను వజ్రోత్సవ శుభసమయములో వేడుకలను ఎంతో ఘనముగా దిగ్విజయంగా జరుపుకొనుటకు మనమందరము కలసి ముందుకు సాగాలని అభిలషిస్తున్నాను.

శుభాభివందనలతో

మీ రావూరి శ్రీనివాసరావు 1984 batch

## ఎస్వీఎస్ఓ - గులాబీ పూదోట

స్కూల్ ఆవరణ అన్ని రంగుల గులాబీ మొక్కలు ,బొటానికల్, కొబ్బరి, అశోక చెట్లు తో అందముగా తీర్చిదిద్దేందుకు సైన్స్ టీచర్ (సూర్యకుమారి ) గారు అన్ని తరగతుల విద్యార్థిని విద్యార్థు లకు పండ్ల పూల మరియు కూరగాయల మొక్కల పెంపకంపై అవగాహన పరిసరాల శుభ్రత పై పలు సూచనలు చేసేవారు మేము ఖాళీ సమయంలో క్లాస్ లు జరుగనప్పుడు చెరువు ఒడ్డున గల బావి నుండి నీరు తీసుకొని వచ్చి వంతుల వారి గా పోసేవారము. మామ్ రంగు రంగుల గులాబీ పూలను విద్యార్థినులకు ఇస్తుండేవారు గ్రామాలనుండి వచ్చే విద్యార్థులందరము కలసి కొబ్బరి చెట్ల క్రింద వనభోజనాల తరహా లో భోజనాలు పూర్తి చేసేవారము నలభై సంవత్సరాల తరువాత 2023 లో వాట్స్ ఆప్ గ్రూప్ ద్వారా 54 సంవత్సరాల వయస్సులో ఒకటైన మనము టైం మిషన్ లో ప్రయాణము చేసి 1980 విద్యార్థి దశకి (14 సంవత్సరాలు ) చేరుకున్నాము. వజ్రోత్సవాలకు అందరము కలసి గొప్ప ఆలోచనలతో జనవరి 13 న కలిసేందుకు కార్యాచరణ సిద్ధం చేసుకొందాం.

## క్లాస్ రూమ్ లో మోడల్ పార్లమెంట్ సమావేశాలు

1983 సంవత్సరం పదవ తరగతి చదువుతున్న సమయంలో సుబ్బారావు మాస్టర్ (సోషల్ ) గారి పర్యవేక్షణలో జరిగాయి . స్కూల్ మెయిన్ బిల్డింగ్ వెనుక టెన్త్ క్లాస్ రూమ్ లో సమావేశాలు జరుపుటకు ఏర్పాట్లు చేసారు. స్కూల్ లోగల అందరి విద్యారుదులతో హాల్ (పూరిపాక) నిండిపోయినది . స్పీకర్ ఛాంబర్, మంత్రులకు ప్రతిపక్ష నాయకులకు వారి స్థానాలను కేటా యించడం జరిగినది . స్పీకర్ ఛాంబర్ వద్దకు హెడ్ మాస్టర్ (శ్రీ గురవయ్య ) మరియి ఉపాధ్యాయులందరి ( ప్రధాని , రాష్ట్రపతి ,ఉపరాష్ట్రపతి ) మెయిన్ బిల్డింగ్ లోగల ఆఫీస్ రూమ్స్ నుండి తీసుకొని రావడానికి మార్షల్స్ గా దేవరంపాటి శ్రీను, ఖాసీం (బేస్బాల్ బ్యాట్స్ ధరించి ) వ్యవహరించి సమావేశాల హాల్ వద్దకు తోడ్కొని వచ్చారు . స్పీకర్ స్థానం ( శ్రీ గురవయ్య మాస్టారు ) లో కూర్చో గానే విద్యార్థు లందరూ లేచి వందేమాతర గీతాలాపన చేసారు మంత్రులు (సయింపు శ్రీను ,షేక్ సుభాని ,ఉష కిరణ్ తదితరులు ) ప్రతిపక్ష నాయకులు ( రావూరి శ్రీను పైనీడి అంజయ్య ) గా వ్యవహరించాము..

ప్రశ్నోత్త రాల సమయములో స్కూల్లో గల సమస్యల గురించి అడగమని సోషల్ మాస్టర్ చెప్పారు

( స్కూల్ ముందు ఉన్న గోడపై గల బ్లాక్ బోర్డు పై రోజూ న్యూస్ పేపర్ లో వచ్చే ప్రధాన వార్తలు వ్రాయడం అలవాటు ఉండేది ) ప్రతిపక్ష నాయకులు(రావూరి శ్రీను ) అధ్యక్ష బ్లాక్ బోర్డు పై పేపర్లో వచ్చే వార్తలు వ్రాయడం లేదు అని చెప్పాను విద్యా శాఖ మంత్రి ( సయింపు శ్రీను) సర్ న్యూస్ పేపర్ లో వార్తలు ఉండడము లేదు అందుకని వ్రాయడం లేదు అని చెప్పాడు వార్తాపత్రికలలో వార్తా లు ఉండటం లేదు అనటం చాలా విచిత్రముగా ఉంది సరైన సమాధానం మంత్రి గారు చెప్పనందుకు నిరసనగా సభ నుండి వాక్

అవుట్ చేస్తున్నాము అని  నేను పైనీడి అంజయ్య  బయటకు వెళ్లి  రెండు నిమిషాల తరువాత వచ్చాము. ఇక నుండి ప్రతి రోజ తప్పని సరిగా బ్లాక్ బోర్డు పై  హెడ్ లైన్స్ వ్రాస్తాం అని మంత్రి గారు చెప్పడం జరిగినది.

రెండవ ప్రశ్న -

పైనీడి అంజయ్య  అధ్యక్ష  భోజన సమయములో  గ్రామాల నుండి వచ్చే విద్యార్థులకు త్రాగు నీరూ మరియి  కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేయడం జరిగింది సుభాని గారు సమాధానమిస్తూ  అన్ని సౌకర్యాలు వీలైనంత త్వరగా కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రశ్నోతరాల సమయము ముగిసినది అని స్పీకర్ స్థానములో ఉన్న గురవయ్య మాస్టారు ప్రకటించారు.